పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసా

## సీఎంఆర్ఎఫ్ పథకం “ ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ”



సూళ్లూరుపేట,పెన్ పవర్, జూలై 4 ఎందరో నిరుపేద రోగుల వైద్య ఖర్చుల నిమిత్తం వ్యయం చేసిన రుణ భారాలను తగ్గించి ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆర్థిక భరోసా అని ఎమ్మెల్యే విజయ శ్రీ అన్నారు. శనివారం సూళ్లూరుపేట పార్టీ కార్యాలయంలో మంజూరైన 29 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించారు. ఎందరో నిరుపేదలు సకాలంలో వారి వద్ద డబ్బు లేక అప్పులు చేసి వైద్య సేవలు పొందిన వారికి ముఖ్యమంత్రి నగదు పథకం కొంత ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందన్నారు. నేటి వరకు కూటమి ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో 5 కోట్ల30 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేశామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు ఏజీ కిషోర్, పెళ్లకూరు పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, మహిళా విభాగం లీడర్ గుత్తి గుంట ప్రమీల, కురుగొండ సొసైటీ అధ్యక్షులు దారా అంకయ్య పలు మండలాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బి.జె.పి పదాధికారుల సమావేశం

## భారతీయ జనతా పార్టీ బుచ్చిరెడ్డిపాళెం రూరల్ మండల అధ్యక్షులు సిద్ధన.మనోహర్ రెడ్డి అధ్యక్షతన మండల పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది.



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూలై 4. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బి.జె.పి నెల్లూరు జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి.వంశీధర్ రెడ్డి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మరియు రూరల్ మండల ఇంచార్జ్ దువ్వూరు.శ్రీనివాసులు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పదాధికారులందరూ వారి వారి ప్రాంతాల్లో ఉన్న బి ఎల్ ఏ 2 లను సమన్వయం చేసుకుంటూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని వేగవంతం చేసే దిశగా పనిచేయాలన్నారు.అదేవిధంగా ఈనెల 6వ తేదీన భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని ప్రతి పోలింగ్ బూత్ లో చిత్రపటానికి నివాళులర్పించి ఆశయ సాధన కొరకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బి.జె.పి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గండి. రఘురామయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చేవూరు.వినయ్ నారాయణ,ఓబిసి మోర్చా తిరుపతి జిల్లా ఇంచార్జ్ గంజం.పెంచల ప్రసాద్, సీనియర్ నాయకులు వన్నెపంట.బాలరాఘవరెడ్డి, ఓబిసి మోర్చా ఐటీ సెల్ కో కన్వీనర్ గెండి.వీరనారాయణ, మండల ప్రధానకార్యదర్శులు పెజ్జాయి.క్రిష్ణారెడ్డి,అల్లం.మస్తానయ్య,మండల ఉపాధ్యక్షులు మావులూరు.అశోక్ రెడ్డి,చీమల. హరినారాయణ,పైడాల. వెంకటేశ్వరరెడ్డి, గెండి.పెంచల క్రిష్ణ,మండల సోషల్ మీడియా కన్వీనర్ పెజ్జాయి.ప్రసన్న కుమార్ రెడ్డి నాయకులు కోనేరు.శ్రీనివాసులు,గుడి.అంకయ్య,పసుపులేటి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుడు వంగవీటి మోహనరంగా కి ఘన నివాళి





కావలి, పెన్ పవర్,జూలై04 బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత వంగవీటి మోహనరంగా గారి 79వ జయంతి సందర్భంగా కావలి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న రంగా విగ్రహానికి పూలమాల వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వంగవీటి మోహనరంగా సామాజిక న్యాయం, పేద ప్రజల సంక్షేమం కోసం చివరి వరకు పోరాడిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేసి, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు సీనియర్ నాయకుడు తోట శేషయ్య, మండలి కృష్ణారావు, వెంగళశెట్టి కళ్యాణి, పసుపులేటి శారద, పసుపులేటి శ్యామ్, ఇల్లూరు మానస, చిన్ని వరప్రసాద్, బీసీ ఐక్యత భవన్ అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్, వెంగళశెట్టి కృష్ణ, నాయబ్ రసూల్, వెంగళశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొని రంగా గారికి ఘన నివాళులర్పించారు.

# ప్రజానాయకుడు రంగా సేవలు

## చిరస్మరణీయం: సామినేని వెంకట కృష్ణ ప్రసాద్





పెన్ పవర్,జూలై04 జగ్గయ్యపేట శ్రీ కృష్ణ దేవరాయ సేవాసమితి ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 79వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం, కోదాడ రోడ్డులోని స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి జనసేన పార్టీ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీ కృష్ణ దేవరాయ సేవాసమితి సభ్యులతో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, వంగవీటి మోహన్ రంగా పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన ప్రజానాయకుడని, ఆయన ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజ సేవా కార్యక్రమాల ద్వారా రంగా సేవలను స్మరించుకోవడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు కామిశెట్టి అమర్నాథ్ ప్రధాన కార్యదర్శి గుంటక లక్ష్మీ నారాయణ కోశాధికారి యర్రపోతు వెంకటేశ్వరరావు గౌరవ అధ్యక్షులు గుత్తి విజయభాస్కర్ ఉపాధ్యక్షులు కొలగాని రాము ముత్యాల శ్రీనివాసరావు జాయింట్ సెక్రటరీ పూల నాగరాజు మహిళా కార్యదర్శులు, రంగా గారి అభిమానులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఏపీలో 51 పట్టణాలకు స్ట్రీట్ వెండింగ్ ప్లాన్‌లకు ఆమోదం

అమరావతి:పెన్ పవర్,జూలై04 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 51 పట్టణ స్థానిక సంస్థల స్ట్రీట్ వెండింగ్ ప్లాన్‌లకు ఆమోదం తెలిపింది. స్ట్రీట్ వెండర్ల చట్టం–2014 ప్రకారం జీవో ఎంఎస్ నెం.140ను జారీ చేస్తూ, వీధి వ్యాపారులకు వర్తించే నిబంధనలు, అమలు మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం.. వెండింగ్ జోన్లలో శాశ్వత నిర్మాణాలకు అనుమతి ఉండదు. తాత్కాలిక స్టాళ్లు ఏర్పాటు చేసుకుని మాత్రమే వ్యాపారం నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే రహదారులు, ఫుట్‌పాత్‌లు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేసింది.

రోడ్ల విస్తరణ, ప్రజాప్రయోజనాల కోసం అవసరమైతే వీధి వ్యాపారులు తమ వ్యాపార స్థలాన్ని మార్చాల్సి ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. విద్యుత్ వ్యవస్థలు, డ్రైనేజీలు, ప్రతిపాదిత రహదారుల సమీపంలో ఎలాంటి ఆక్రమణలు చేయరాదని ఆదేశించింది. వెండింగ్ జోన్లలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, చెత్తను నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే వేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రజారోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. ప్రతి ఐదేళ్లకోసారి పట్టణ స్థానిక సంస్థలు స్ట్రీట్ వెండింగ్ ప్లాన్‌ను రూపొందించి అవసరమైన మార్పులు చేయనున్నాయి. అర్హులైన వీధి వ్యాపారులకు మాత్రమే వెండింగ్ సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు జారీ చేయనున్నారు. అలాగే వెండింగ్ జోన్లలో మౌలిక సదుపాయాలను యూఎల్‌బీలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించింది.

# స్వచ్ఛ రథం సద్వినియోగం చేసుకోండి “ కార్యదర్శి సుభాషిని “



సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 4 గ్రామాల స్వచ్ఛత,పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛరథం వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏకొల్లు పంచాయితీ కార్యదర్శి సుభాషిని తెలియజేశారు. స్వచ్ఛరథం కార్యక్రమంలో భాగంగా శనివారం ఏకొల్లు గ్రామంలో స్వచ్ఛరథం పురవీధుల్లో సంచరించి గృహాల్లోని వాడి పారవేసిన ప్లాస్టిక్, ఐరన్, ఫైబర్, పేపర్, గాజు తదితర వ్యర్థాలు అన్నిటిని స్వచ్ఛ రథంకు అందజేసి అందుకు ప్రతిఫలంగా వారికి అవసరమైన నిత్యవసర సరుకులను పొందారు. ఈ సందర్భంగా కార్యదర్శి సుభాషిని మాట్లాడుతూ గృహాల్లో, ఇంటి ఆవరణంలో ఉన్న ఏ వ్యర్థ సంబంధ సామాగ్రినంతటిని స్వచ్ఛ రథంకు అందజేసి, స్వచ్ఛ గ్రామం కు సహకరించాలని సూచించారు. ప్రతి వస్తు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రతి మాసంలో గ్రామానికి వచ్చే స్వచ్ఛ రథ వాహనానికి చేరవేయాలని సూచించారు. ప్రతి వ్యర్థ వస్తువులకు ప్రతిఫలంగా తిరిగి స్వచ్ఛ రథం నుండి నిత్యవసర సరుకులతో పాటు, అవసరమైతే వాటి తూకానికి విలువ కలిగిన నగదును కూడా పొందవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుభాషిని, ఇంజనీరింగ్ అసిస్టెంట్, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, సచివాలయ ఏఎన్ఎం హారతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత రేబిస్ టీకా కార్యక్రమం



నెల్లూరు పెన్ పవర్,జూలై04 కావలి, ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6వ తేదీ (సోమవారం) కావలి పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో పెంపుడు జంతువులకు ఉచితంగా రేబిస్ నివారణ టీకాలు వేయనున్నట్లు ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వై.వి. రామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కావలి పట్టణం మరియు పరిసర ప్రాంతాలలోని పెంపుడు కుక్కలు, పిల్లుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సోమవారం ఉదయం నుంచే ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

# నా కొడుకు బూడిద కావాలి..: గాదె సాయికృష్ణ తల్లి

పెన్ పవర్,జూలై04 కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సాయికృష్ణ ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లామని విజయలక్ష్మి తెలిపారు. అయితే, అప్పటి సీఐ నాగరాజు తన కుమారుడిని చూడనీయకుండా వెనక్కి పంపించారని అన్నారు. ఈ కేసులో న్యాయం చేయాలని విచారణాధికారిని సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి వేడుకున్నారు. ‘విచారణలో కేసు విషయాలు అన్నీ అడిగి తెలుసుకున్నారు. నా కొడుకు బూడిద నాకు కావాలి. బూడిద ఇవ్వకపోతే నడిరోడ్డుపై పెట్రోల్ పోసుకుని తగలబెట్టేసుకుంటా. నా కొడుకుని ఎందుకు చంపారు..? ఎవరెవరు ఉన్నారో అందరినీ శిక్షించాలి. నా కొడుకు చేతిలో మేకులు దింపి చంపారు. నలుగురైదుగురినే అరెస్టు చేశారు..? మిగిలిన వాళ్లను ఎందుకు అరెస్టు చేయలేదు..? నా ఇంటికి వచ్చి నా బిడ్డని తీసుకెళ్లిన వాళ్లు ఎక్కడ..? ఇందులో ఉన్న వాళ్లెవరినీ వదిలిపెట్టొద్దు. ఇందులో ఉన్న వాళ్లందరూ నాకు తెలుసు.



# ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో రెండు హెల్ప్ డెస్కుల ఏర్పాటు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, జులై, 04, జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహిస్తూ దోషరహిత ఓటర్ల జాబితాను రూపొందించడం లక్ష్యంగా కృషిచేస్తున్నామని, ఈ బృహత్తర కార్యక్రమంలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో సమగ్ర సవరణ ప్రక్రియ నేపథ్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సర్ ప్రక్రియ తీరుతెన్నులను కలెక్టర్ వివరించారు. 17,13,445 ఓటర్లకు గాను పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలు, వాటి డిజిటైజేషన్ తదితరాలను వివరించారు. పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు వెబ్‌సైట్లో సెర్చ్ యువర్ నేమ్ ఇన్ లాస్ట్ ఎస్ఐఆర్ ద్వారా 2002 ఎస్ఐఆర్ జాబితా నుంచి ఓటరు సమాచారం పొందే విధానాన్ని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. మ్యాపింగ్, ఎన్యూమరేషన్ ఫారాలు నింపే విధానంతో డిజిటైషన్ గురించి వివరించారు. ఓటర్లు ఫారాలు నింపడం, సమర్పించడంలో సహకరించేందుకు జిల్లాలోని 1,792 పోలింగ్ స్టేషన్ల పరిధిలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం, సందేహాల నివృత్తి కోసం ఈ హెల్ప్ డెస్కులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీఎల్ఏలు కూడా ప్రక్రియపై ఉన్న అవగాహనతో క్షేత్రస్థాయిలో సహాయసహకారాలు అందించాలన్నారు. ఓటు భద్రత కోసమే ఈ




సర్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని.. అర్హులైన ప్రతిఒక్కరూ జాబితాలో ఉండేలా స్వచ్ఛమైన జాబితా రూపకల్పనలో సహకరించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేసి.. వారి నుంచి సూచనలు స్వీకరించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు పి.హరికృష్ణ (ఏఏపీ), కాకాని తరుణ్ (భాజపా), పి.డేనియల్ (బీఎస్పీ), డీవీ కృష్ణ (సీపీఎం), వై.ఆంజనేయరెడ్డి, జి.సుందర్ పాల్ (వైఎస్ఆర్‌సీపీ) పాల్గొన్నారు.

# కులాల కుంపట్లు రాజేస్తున్న సోషల్ మీడియా వెనుక అసలు సూత్రధారులు ఎవరు రాచకొండ లక్ష్మయ్య

గుంటూరు, పెన్ పవర్, జులై, 04, యూట్యూబ్ సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఐటి మంత్రి అందరిని చెప్పలేని విధంగా కించపరిచే విధంగా పోస్టులు పెట్టించి ఇచ్చాడు, కానీ ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియాలో తీవ్రమైన, అనుచిత వ్యాఖ్యలు చేసి అరెస్టయిన యూట్యూబర్ జోసెఫ్ రావణ్ (ప్రశ్న రావణ్) ఉదంతం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ అరెస్ట్ వెనుక, రాజకీయంగా ఎదుర్కొనేందుకు కొందరు నేతలు నడిపించిన గుట్టుమట్లు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. నెలనెలా ?3 లక్షల జీతం.. ఎవరి కోసం? రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత దూషణలకు దిగడమే పనిగా పెట్టుకున్న జోసెఫ్ రావణ్‌కు ప్రతి నెలా ?3 లక్షల రూపాయల పారితోషికం అందుతోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తూ, ఆయన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా వీడియోలు రూపొందించడానికే ఈ భారీ మొత్తాన్ని వెనుక ఉండి ఒక ప్రత్యేక రాజకీయ వర్గం నడిపించిందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రూ. 25 లక్షలతో హైటెక్ వీడియో ఎక్విప్మెంట్ కొద్దిరోజుల క్రితం జోసెఫ్ రావణ్ సరికొత్త, అధునాతన వీడియో ఎక్విప్మెంట్ (కెమెరాలు, ఎడిటింగ్ సెటప్) కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. దీని కోసం ఏకంగా ?25 లక్షల రూపాయలను ఒక ప్రముఖ రాజకీయ పార్టీకి చెందిన ఐటీ వింగ్ లేదా దానికి సంబంధించిన కీలక నేతలే సమకూర్చారనే వార్తలు గుప్పుమంటున్నాయి. సాధారణ యూట్యూబర్‌కు ఇంతటి భారీ ఆర్థిక సహాయం వెనుక ఉన్న ఆ 'అదృశ్య హస్తం' ఎవరిదనే కోణంలో పోలీసులు కూడా విచారణ జరుపుతున్నారు. సోషల్ మీడియా ఇన్చార్జిగా సజ్జల భార్గవ్ రెడ్డితో ఉన్న సంబంధం ఏంటి?



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన సోషల్ మీడియా విభాగంలో గతంలో అత్యంత కీలకమైన పాత్ర పోషించిన సజ్జల భార్గవ్ రెడ్డి కి, ఈ జోసెఫ్ రావణ్‌కు మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. భార్గవ్ రెడ్డి నేతృత్వంలోని సోషల్ మీడియా నెట్‌వర్క్ నుంచే ఈ తరహా కంటెంట్ క్రియేటర్లకు స్క్రిప్ట్‌లు, ఆర్థిక వనరులు మరియు సాంకేతిక సహాయం అందేవని.. అందులో భాగంగానే జోసెఫ్ రావణ్ కూడా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తూ వీడియోలు చేశారని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు వాక్ స్వాతంత్ర్యం పేరుతో హద్దులు దాటి చేసే వ్యక్తిగత దూషణల వెనుక ఉన్న ఇలాంటి పెయిడ్ ఆర్టిస్టుల నెట్‌వర్క్‌ను, వారి వెనుక ఉన్న అసలు సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టాలని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య డిమాండ్ చేశారు

# ఆన్‌లైన్ మార్కెటింగ్‌పై అవగాహన ముఖ్యం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







గుంటూరు, పెన్ పవర్, జులై, 04, ప్రస్తుత డిజిటల్ యుగంలో ఉత్పత్తులకు విస్తృత మార్కెట్‌ను చేరుకోవాలంటే ఆన్‌లైన్ మార్కెటింగ్‌పై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో శనివారం జరిగిన హస్తకళా ఉత్పత్తుల తయారీ వర్క్‌షాప్‌తో పాటు ఆన్‌లైన్ మార్కెటింగ్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి.. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపారులు, చేతివృత్తిదారులు ఈ-కామర్స్ వేదికలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా తమ ఉత్పత్తులను స్థానిక మార్కెట్‌కే పరిమితం కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో విక్రయించే అవకాశం కలుగుతుందన్నారు.

డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా ప్రచారం, ఆన్‌లైన్ చెల్లింపులు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగంపై అవగాహన పెంచుకోవడం ద్వారా వ్యాపార అవకాశాలు మరింత విస్తరిస్తాయని పేర్కొన్నారు. ఉత్పత్తుల నాణ్యత, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, సరైన బ్రాండింగ్‌తో పాటు ఆన్‌లైన్ ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావుతో పాటు స్టెల్లా కాలేజ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# అమరావతిపై ఆటలాడితే సహించం ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, పెన్ పవర్, జులై, 04, ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీక అమరావతి రాజధాని అని, రాష్ట్రానికి గుండెవంటి ప్రాంతంపై వైసీపీ ఇష్టారీతిన మాట్లాడటం దారుణమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం స్థానికి నెహ్రూనగర్ లో రూ.46 లక్షలు, బుచ్చయ్యతోటలో 36.50 లక్షలు, మల్లిఖార్జున పేటలో రూ.53 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రానికి రాజధాని ఎక్కడ ఉందో కనీసం గూగుల్ కూడా చెప్పలేని దారుణమైన పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహా సంకల్పంతో అమరావతి వంటి గొప్ప రాజధాని నిర్మాణం చేపడితే ఒక రోజు మూడు రాజధానులు, మరో రోజు



మావిగన్, ఇంకో రోజు విజయవాడ అంటూ జగన్ పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోయాయని, తమ ప్రభుత్వంలో పరిశ్రమలకు కేరాఫ్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దామని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా చర్యలు చేపట్టామని, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. సర్ పై అపోహలు వద్దని స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రయోజనాలకు పార్టీలు కట్టుబడి ఉండాలి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు

గుంటూరు, పెన్ పవర్, జులై, 04, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఆనాడు అమరావతిని అంగీకరించి... నేడు మావిగన్ పేరుతో రాష్ట్ర ప్రజలను గందరగోళానికి గురిచేయడం సమంజసం కాదని, తక్షణమే ఆ మాటను ఉపసంహరించుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముప్పాళ్ళ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలలో వింత ధోరణులు కనిపిస్తున్నాయన్నారు. ప్రధానంగా రాష్ట్ర రాజధాని అమరావతిని లక్ష్యంగా చేసుకుని ఈ ధోరణులు నెలకొనడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర విభజన తరువాత నూతన ఆంధ్రప్రదేశ్లో జరిగిన తొలి శాసనసభ సమావేశాలలో రాజధాని అంశం చర్చకు వచ్చిందని, అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు అమరావతిని రాజధానిగా ప్రతిపాదించగా, సభలో ఉన్న అధికార, ప్రతిపక్షాలతో పాటు అన్ని పార్టీలు రాజధానిగా అమరావతిని అంగీకరించాయన్నారు. రైతులు సైతం ముందుకు వచ్చి రాజధానికి 33 వేల ఎకరాలు ఉదారంగా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ముప్పాళ్ళ గుర్తుచేశారు. రాజధానికి 30 వేల ఎకరాలు అవసరమని అసెంబ్లీ సాక్షిగా జగన్ చెప్పిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాజధాని విషయంలో తుది నిర్ణయం వెలువడకముందే విజయవాడ - గుంటూరు పరిసరాలలో రాజధాని ఉండాలని తొట్టతొలిగా చెప్పిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) అని అన్నారు. తాను రాజధానిలోనే ఇల్లు కట్టుకుంటున్నానని, రాజధానిని మార్చబోమని ఆనాటి ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్తో పాటు వైసీపీగీ నాయకులు చెప్పడం జరిగిందని, తీరా అధికారం చేపట్టిన తరువాత మూడు రాజధానుల పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేశారన్నారు. లోక్సభ, రాజ్యసభలు ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని గుర్తించిన తరువాత మాటమార్చడం, మావిగన్ను తెరమీదకు తీసుకురావడం తీవ్ర ఆక్షేపణీయమని, అది వైసీపీకే నష్టదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు పార్టీలు కట్టుబడి ఉండాలని సూచించారు. కార్మికులు, సబ్ కాంట్రాక్టర్ స్థితిపై సిఎం సమీక్షించాలి అమరావతిలో నిర్మాణ పనులు చేస్తున్న వేలాది మంది కార్మికులు, సబ్ కాంట్రాక్టర్ల పరిస్థితిపై ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షించాలని ముప్పాళ్ళ కోరారు. ఇటీవల సీపీఐ బృందం అమరావతిలో పర్యటించిందని, తమ పర్యటనలో నూతన అసెంబ్లీ, సచివాలయ టవర్లు, ఆధునిక హైకోర్టు నిర్మాణ పనులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు కేటాయించిన భవంతులను పరిశీలించడం జరిగిందన్నారు. రాజధాని నిర్మాణానికి 26 వేల మంది శ్రామికులు పనిచేస్తున్నట్లు మంత్రి నారాయణ చెబుతున్నారని, కానీ తమ పరిశీలనలో ఆ సంఖ్యలో సగం మంది పనిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. అక్కడ ఉన్న పరిస్థితిని అధికారులు, కాంట్రాక్టర్లు ఎక్కువ చేసి చూపిస్తున్నట్లు వాస్తవ పరిస్థితి ఉందన్నారు. పెద్ద పెద్ద పనులను ఒప్పుకున్న కాంట్రాక్టర్లు ఆయా పనులను సబ్ కాంట్రాక్టర్లకు అప్పజెప్పారని, అయితే వారికి తగినంత ధరను చెల్లించడటం లేదనే సందేహం తమ పరిశీలనలోకి వచ్చిందన్నారు. సబ్ కాంట్రాక్టర్లు, పనిచేస్తున్న కూలీలకు సకాలంలో సరైన కూలీ




రేట్లు ఇవ్వకపోవడంతో తమ స్వంత రాష్ట్రాలకు వెళ్ళిన కూలీలు తిరిగి రావడం లేదని తెలిసిందన్నారు. రాజధాని పనులు మరింత వేగవంతంగా జరగటానికి కాంట్రాక్టర్ల వ్యవస్థ ఎలా పనిచేస్తుంది, సబ్ కాంట్రాక్టర్ల పరిస్థితి ఎలా ఉంది, కూలీలకు ఏమేరకు వేతనాలు ఇస్తున్నారనే అంశాలను ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షించాలని కోరారు. అక్కడ పోలీస్, వైద్య వ్యవస్థలను మెరుగుపరచాల్సి ఉందన్నారు. కార్మికులు పనిచేసే చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఉచిత మందులు ఇచ్చి వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. అదేవిధంగా కార్మికులు నివసిస్తున్న షెడ్లు వద్ద కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వాహనాల రాకపోకల కారణంగా జరిగిన ప్రమాదాలలో ఇద్దరు- ముగ్గురు చనిపోయినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. నత్తనడకన సాగుతున్న తుళ్లూరు-తాడికొండ రహదారి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. చంద్రబాబు నివాసం పక్కన సుమారు 1100 ఎకరాలలో ఉన్న రైతుల ప్లాట్లలో మెగా కంపెనీ అడుగు కూడా పెట్టలేదని, అక్కడ త్వరితగతిన అభివృద్ధి చేసి ఇస్తే ప్రైవేటు నిర్మాణాలు వేగవంతం అవ్వడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. హైస్కూల్ విద్య వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించి అన్ని వర్గాల విద్యార్థులకు ఉచిత విద్య అందించాలన్నారు. రాజధాని కోసం ఇంకా భూమి సేకరించే ఆలోచనను విరమించుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజధాని రైతులు, రైతు కూలీలు, కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మేలు జరిగేలా భవిష్యత్తులో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు ముప్పాళ్ళ వెల్లడించారు. తొలుత మన్యం వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి అకిటి అరుణ్ కుమార్, పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, నాయకులు మేకపోతు శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు జి.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రావాన్ ప్రకాష్ రాజ్ కి ప్యాకేజ్ ఇచ్చి మాట్లాడిస్తున్నారు జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు

గుంటూరు, పెన్ పవర్, జులై, 04, కుల సంఘాల పేరుతో మీటింగ్ లు పెట్టి రావన్ పవన్ కళ్యాణ్ పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ని కొన్ని కులాలకు దూరం చేయాలి అని కుట్ర పన్నుతున్నారు జనసేన పార్టీ రాజకీయాల్లో మార్పు తేడానికి పని చేస్తుంది దళితలను పవన్ కళ్యాణ్ కి దూరం చేయాలని చూస్తున్నారు రాష్ట్రంలో కులాల మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది కోసం వైసీపీ ప్రయత్నిస్తోంది బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల కోసం జనసేన పార్టీ స్థాపించింది ప్రజల మధ్యకి జనసేన పార్టీ బలంగా వెళుతుంది అది తట్టుకోలేక విష ప్రచారం చేస్తున్నారు దళిత సభ లో పవన్ కళ్యాణ్ ని తిట్టాల్సిన అవసరం ఏమి ఉంది జగన్మోహన్ రెడ్డి మీకు ప్యాకేజ్ ఇచ్చి ఇలా మాట్లాడించారా




డాక్టర్ సుధాకర్ ని వైసీపీ హింసింస్తే అప్పుడు ఏం అయ్యారు ఈ దళిత నాయకులు మీరు మాట్లాడే ప్రతి మాటకి బదులు గా సమాధానం చెప్పేందుకు మా వీర మహిళలు సిద్ధంగా ఉన్నారు రావాన్ ని విచారణకు తీసుకువెళ్తే వైసీపీ నాయకులకు ఏంటి సంభందం పైడ్ ఆర్టిస్ట్ లు పెట్టి విష ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు 2019 -24 మధ్య ఒక్క ప్రాజెక్ట్ తీసుకురాలేదు ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, ప్రతిపాడు పిఓసి నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ ఎర్రం శెట్టి పద్మావతి, జిల్లా కార్యదర్శి మిర్చి యార్డ్ డైరెక్టర్ నక్కల వంశీకృష్ణ ,నగర ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్, నగర కార్యదర్శి తుమ్మల నరసింహారావు తదితరులు పాల్గొన్నార

# అల్లూరి సీతారామరాజు నేటి యువతకు ఆదర్శం....బండారు శ్రీనివాసరావు

భట్టిప్రోలు, పెన్ పవర్ (జులై 04) అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని భట్టిప్రోలు మినీ ట్యాంక్ బండ్ స్ఫూర్తి స్థల్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి శనివారం వివేకానంద విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహ సాధన కమిటీ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువతకు అల్లూరి సీతారామరాజు లో ఉన్న దేశభక్తి ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శమన్నారు. ఆధ్యాత్మిక స్వామీజీగా జీవితం గడపాలనుకున్న అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలకుల ఆగడాలు భారతదేశం యొక్క బానిసత్వం చూచిన అల్లూరి భరతమాత దాస్య సుంకలాల విడిపించటం కోసం అచంచలమైన దేశభక్తితో సాహసంతో బ్రిటిష్ వారిని ఎదిరించి సాయుధ పోరాటం చేసి తెల్లవారి గుండెలలో నిదురించిన అల్లూరి సీతారామరాజు దేశభక్తి అందరికీ ఆదర్శం అన్నారు. మన వారి మోసపూరిత సమాచారంతో బ్రిటిష్ వారి తూటాలకు బలి అయిన మన్యం వీరుడు స్వాతంత్ర



సమరయోధుడు అల్లూరి సీతారామరాజు మనందరం దేశభక్తి కలిగి ఉండటం సరైన నివాళి అన్నారు, ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు లీలామోహన్రావు రావూరి సత్యనారాయణమూర్తి బొలిశెట్టి శ్రీనివాసరావు, పొన్నపల్లి సత్యనారాయణ, వంగర చలమయ్య సిద్ధాంతి, జంజనం హేమశంకరరావు, ఉమామహేశ్వరరావు వేల్పూరు శ్రీనివాసరావు, బూర్లె రామ ప్రసాద్, చల్లా శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి సారధి, గొరిపర్తి బోసు, వంగర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.20 లక్షలిస్తే విదేశాల్లో ఉద్యోగం

పలాస :పెన్ పవర్, జూలై4 'విదేశాల్లో ఉద్యోగం. నెలకు రూ.60వేలు సంపాదించే అవకాశం. ఇంకెందుకు ఆలస్యం. నాకు ఒక్కొక్కరు రూ.1.20 లక్షలు చెల్లిస్తే పాస్‌పోర్టుతోపాటు ఎబ్రాయడ్ దేశం వెళ్లడానికి అన్నీ ఏర్పాట్లు చేస్తా'నని కోటబొమ్మాళి మండలం బలపురానికి చెందిన బ్రోకరు ముక్కు సురేష్ నిరుద్యోగులను నమ్మించాడు. దీంతో పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీ జయరామచంద్రపురం గ్రామానికి చెందిన బద్రి వెంకటరమణ, మర్ల రాజేష్, మర్ల వెంకటరావు, మర్ల జగన్నాయకులు, మల్లారపు వాసు, మార్పు రామకృష్ణ రూ.8.40 లక్షలు చెల్లించారు. ఇదేవిధంగా ఇచ్ఛాపురం మునిసిపాలిటీకి చెందిన నిరుద్యోగులు కూడా అంతకన్నా ఎక్కువ నగదు చెల్లించారు. దీంతో బ్రోకర్ వారిని చండీఘర్ తీసుకెళ్లి ఇంటర్వ్యూలు చేయించారు. తర్వాత ఉద్యోగ నియామకపత్రాలు పాస్‌పోర్టులు సైతం అందించారు. వారంతా ఇక తమకు ఉద్యోగాలు గ్యారంటీ అని సంతోషించారు. ఇటీవల హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు ఉద్యోగ నియామకపత్రాలు పాస్‌పోర్టులతో చేరుకున్నారు. అక్కడ తనిఖీ చేసిన అధికారులు అవి నకిలీ పాస్‌పోర్టులుగా గుర్తించి వారిని వెనక్కి పంపిచేశారు. దీంతో తాము మోసపోయామని నిరుద్యోగులంతా లబోదిబోమంటున్నారు. తామంతా బ్రోకరును ప్రశ్నిస్తే దిక్కున్నచోట చెప్పుకోమని గదమాయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు రాలేదు..

# ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోపు విజయవంతంగా పూర్తి చేయాలి -- నియోజకవర్గ పరిశీలకులు అడక స్వాములు

చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 04 : చిలకలూరిపేట : భారత ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతగా తీసుకొని గడువులోపు పూర్తి చేయాలని చిలకలూరిపేట నియోజకవర్గ పరిశీలకులు అడక స్వాములు పిలుపునిచ్చారు. శనివారం చిలకలూరిపేట పట్టణంలోని 22వ వార్డు మరియు 8వ వార్డుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృతంగా పర్యటించి, పలు ప్రాంతాల్లో పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో గత నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియ ఈ నెల 14వ తేదీతో ముగియనున్నందున మిగిలిన రోజులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలను పంపిణీ చేయడంలో పార్టీ శ్రేణులు మంచి కృషి చేశారని, అయితే వాటిని పూర్తి వివరాలతో నింపించి సంబంధిత బిఎల్ఓలకు గడువులోపు అందజేయడంపై మరింత దృష్టి సారించాలని కోరారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఇంటిని సంప్రదించి అవసరమైన పత్రాలను పూర్తి చేయించాలని తెలిపారు.క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, ముఖ్యంగా బూత్ లెవెల్ ఏజెంట్స్ సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హ ఓటరు వివరాలను నమోదు చేయించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్



కరిముల్లా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్.ఎస్. సుభాని, చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు మురుకొండ మల్లిబాబు, క్లస్టర్ ఇంచార్జ్‌లు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, చెవురి కృష్ణ మూర్తి గారు,మాజీ వార్డు కౌన్సిలర్లు కొత్త కుమారి, కునాల ప్రేమిల, బిఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 04 : చిలకలూరిపేట : మాజీ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు ఈరోజు పేటలోని ఆమె నివాసం వద్ద దివంగత ప్రజానేత వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.దరియావలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహన్ రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ప్రజాసేవ, నిరుపేదల పట్ల చూపిన అంకితభావం, సామాన్య ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని నాయకులు గుర్తు చేసుకున్నారు. మోహన్ రంగ ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం మాజీ మంత్రి విడదల రజిని నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలు సంకల్పం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వంగవీటి రంగా అభిమానులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు సంఖ్యలో పాల్గొని వంగవీటి మోహన్ రంగకు ఘన నివాళులు అర్పించారు.

# తగ్గేది లేదు, అమరావతికి వెళ్తాం..!!

పెన్ పవర్, జూలై4 ఏపీ రాజకీయం ఇప్పుడు రాజధాని చుట్టూ తిరుగుతోంది. అమరావతి రాజధానిగా ఉంటుందని కూటమి నేతలు చెబుతుంటే.. మాజీ సీఎం జగన్ మావిగన్ ప్రతిపాదన పైన కీలక ప్రకటన చేసారు. వచ్చే ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెడతామని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలు అమరావతి గ్రామాల్లోకి వెళ్లే సమయంలో దాడి జరిగింది. కాగా.. ఇప్పుడు అమరావతి గ్రామాల్లో మరోసారి పర్యటన పైన ఆ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మరోసారి పర్యటనకు వెళ్లాలని డిసైడ్ అయింది. అమరావతి రైతులను సీఎం చంద్రబాబు మోసం చేసారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. అమరావతిలో కట్టడాలకే వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని.. రైతులకు ఎప్పుడు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అమరావతిని అప్పుల కుప్పగా మార్చుతున్నారని.. ఎప్పటి లోగా నిర్మాణాలు పూర్తి చేస్తారో చెప్పటం లేదని వ్యాఖ్యానించారు. అసలు అమరావతికి ఎంత ఖర్చు చేస్తున్నారు.. ఎంత అవసరమో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే రూ 50 వేల కోట్లు రాజధాని పేరుతో అప్పులు చేసారని చెప్పుకొచ్చారు. జగన్ పైన విమర్శలు చేసేందుకు.. తిట్టేందుకు ముందుకు వచ్చే మంత్రులు తమ శాఖల పని తీరు గురించి మాత్రం మాట్లాడరని మండిపడ్డారు. మావిగన్ అంటే మంత్రులు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. ాాత్రీంశీ =ముఃు ఏపీలో ఓటు –హైదరాబాద్‌లో ఉద్యోగం.. ాా×=లో నమోదు ఎక్కడ.. ఎలా..!? అమరావతి రైతులకు మద్దతుగా నిలుస్తాం సింగపూర్ తరహా రాజధాని నిర్మాణం చేస్తామని.. చివరకు మున్సిపాల్టీ చేస్తున్నారని పేర్ని నాని చెప్పుకొచ్చారు. రాజధానిలో పేదలకు ఇచ్చిన 50 వేల పట్టాలు రద్దు చేసారని గుర్తు చేసారు. రాజధాని పేరుతో దోపిడీ ప్రజలకు కళ్లకు కట్టినట్లుగా



కనపడుతోందని చెప్పారు. అమరావతి రైతుల ను కలిసేందుకు వెళ్తే దాడులు చేస్తారని..ఇదేం రాజకీయమని ప్రశ్నించారు. రైతుల కష్టాలు చూసేందుకు మళ్లీ అమరావతి వెళ్తాం.. రైతులను కలుస్తామని పేర్ని నాని ప్రకటించారు. అమరావతికి వెళ్తాం.. తగ్గేది లేదు.. భయపడేది లేదని వ్యాఖ్యానించారు. మావిగన్ పేరు చెబితే చంద్రబాబు అల్లాడిపోతున్నారని.. అమరావతిలో అవినీతి జరగటం లేదని రూపించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వంలో అవినీతి తారా స్థాయికి చేరిందని విమర్శించారు.

# ఆళ్లమూడిలో యాదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు.... కానరాని అధికారులు.





భట్టిప్రోలు,పెన్ పవర్ (జులై 04): భట్టిప్రోలు మండలం పరిధిలోని ఆళ్లమూడి గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి. వ్యవసాయ భూములు, ప్రభుత్వ భూములు,చెరువులలో నుంచి భారీ యంత్రాలతో మట్టిని తరలిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పగలు, రాత్రి తేడాలు లేకుండా జేసీబీలు, ట్రాక్టర్లతో మట్టి తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అక్రమ తవ్వకాల వల్ల పంట పొలాలు దెబ్బతినడంతో పాటు భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖల నుంచి ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. అక్రమ తవ్వకాల వెనుక ప్రభావశీలుల హస్తం ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా యంత్రాంగం వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పర్యావరణానికి నష్టం కలగకుండా అక్రమ తవ్వకాలను పూర్తిగా అరికట్టాలని కోరుతున్నారు.

# టిడ్కో బాధితులకు శుభవార్త

మదనపల్లె,పెన్ పవర్, జూలై4 సొంతింటి కల సాకారానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అప్పటి టీడీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. మూడు విభాగాలలో బహుళ అంతస్తులు నిర్మించాలని తలచింది. ఒక విభాగాన్ని పూర్తి చేసింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన రెండు విభాగాలను రద్దు చేసింది. అయితే ఇందుకోసం లబ్ధిదారుడు తన వాటా కింద చెల్లించిన డిపాజిట్ సొమ్ము ఇవ్వకుండా ఆపేసింది. ఆ నిధులను కూడా ఇతర పథకాలకు వాడేసుకుంది. అటు ఇల్లు, ఇటు సొమ్ము రాకపోవడంతో బాధితులు ఆరేళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వారిపట్ల కరుణ చూపింది. వారు చెల్లించిన రూ.12,500, రూ.25,000 సొమ్ము వెనక్కి ఇచ్చేలా నిధులు మంజూరు చేసింది. ఇలా మదనపల్లె మున్సిపాలిటీలో 1,709 మందికి సంబంధించిన రూ.3.09 కోట్లు చెల్లింపులకు శ్రీకారం చుట్టింది. లబ్ధిదారుల వివరాలు తీసుకుని వారి బ్యాంకు ఖాతాకు జమ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

లబ్ధిదారుల వివరాల సేకరణలో అధికారులు

మదనపల్లె మున్సిపాలిటీలో పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల సాకారానికి అప్పటి ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాల కల్పన సంస్థ(టిడ్కో) బహుళ అంతస్థుల పథకానికి రూపకల్పన చేసింది. ఇందులో భాగంగా మదనపల్లె–తిరుపతి జాతీయ రహదారి పక్కన శానిటోరియం సమీపంలోని వెంకప్పకోట రెవెన్యూ గ్రామంలోని 36ఎకరాల్లో మూడు విభాగాల్లో నిర్మాణం మొదలు పెట్టారు. జీప్లస్–3 నమూనాలో అపార్ట్‌మెంట్స్ నిర్మించి ఆన్‌లైన్ పద్ధతిలో లబ్ధిదారులకు కేటాయించాల్సి ఉంది. అర్హులైన లబ్ధిదారులకు 3,773 ఫ్లాట్లు కేటాయించగా అందులో 3,560కి ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. అప్పట్లో మున్సిపల్ కమిషనర్ పేరున కేటగిరి–1లో 300 చ.అ. విస్తీర్ణానికి లబ్ధిదారుడి వాటాగా ఒకేసారి రూ.500, కేటగిరి–2లోని 365చ.అ. విస్తీర్ణానికి రూ.12,500, కేటగిరి–3లోని 430చ.అ. విస్తీర్ణానికి రూ.25,000 డీడీలు చెల్లించారు. మొదటి కేటగిరి నిర్మాణానికి ఒకేసారి రూ.500 చెల్లించగా, రెండో కేటగిరి లబ్ధిదారుడు రూ.50వేలను రూ.12,500 చొప్పున





నాలుగు విడతల్లో, మూడో కేటగిరికి చెల్లించాల్సిన లక్ష రూపాయలను రూ.25,000 చొప్పున నాలుగు విడతల్లో చెల్లించాల్సి ఉంది. పథకం ప్రారంభంలో లబ్ధిదారులు మొదటి విడతగా చెల్లించాల్సిన రూ.500, రూ.12,500, రూ.25,000లను చెల్లించారు. వీరిలో రెండో కేటగిరిలో 957 మంది రూ.12,500 చొప్పున రూ.1.20 కోట్లు, మూడో కేటగిరిలో 752 మంది రూ.25,000 చొప్పున రూ.1.90 కోట్లు చెల్లించారు. మొదటి కేటగిరిలో 1,872 మంది రూ.500 చొప్పున చెల్లించగా నిర్మాణం పూర్తి చేసి ఫ్లాట్లను లబ్ధిదారులకు కేటాయించారు. మిగిలిన కేటగిరి–2, కేటగిరి–3లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడంతో లబ్ధిదారులు ఇతర పథకాలకు వెళ్లిపోయారు. చెల్లించిన సొమ్ముకోసం ఆరేళ్లుగా నిరీక్షిస్తుండగా తాజాగా కూటమి ప్రభుత్వం వెనక్కి ఇవ్వడానికి ముందుకొచ్చింది. 1,709 మందికి రూ.3.09కోట్లు చెల్లించడానికి ప్రక్రియ ప్రారంభించింది. ఇందులో భాగంగా గతంలో లబ్ధిదారుడు తీసిన డీడీని, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసు పుస్తకం వివరాలను సేకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

# మార్పు విద్యార్థులతోనే సాధ్యం





కర్నూలు.పెన్ పవర్, జూలై4 దేశంలో మార్పు రావాలంటే అది విద్యార్థులు, యువతతోనే సాధ్యమని సీపీఐ జాతీయ కార్యదర్శి కే.రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక శివారులోని పీజీఆర్ ఫంక్షన్ హాలులో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు మూడో రోజు జరిగాయి. 'అంతర్జాతీయ, జాతీ య, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు విద్యార్థుల కర్తవ్యం' అనే అంశంపై రామకృష్ణ మాట్లాడారు. యువత, విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని పిలుపుని చ్చారు. వారు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలుతాయన్నారు. ముఖ్యంగా శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో, తమిళనాడులో ప్రభుత్వాల మార్పునకు విద్యార్థులు, యువతే కీలకమన్నారు. విద్యార్థులను, యువతను తక్కువ అంచనా వేయకూడదన్నారు. నేడు ధనవంతులే ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతున్నారని, ప్రజా సేవ చేసేవారికి అవకాశం లేకుండా పోయిందన్నారు. ప్రముఖ పార్టీలు కూడా డబ్బులున్న వారికే సీట్లు కేటాయిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో 80 శాతం ఎమ్మెల్యేలు సంపాదనే ధ్యేయంగా సింగిల్ ఎజెండాతో పని చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రూ.3.30 లక్షల వేల కోట్ల అప్పులు చేశారని, సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండేళ్లల్లోనే రూ.3.47లక్షల వేల కోట్లు అప్పుల చేశారని విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విదేశాల్లో పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీకి లక్షల మంది ఫాలోవర్స్ వచ్చారనీ, దీనిపై ప్రభుత్వం

కూడా భయాందోళనలకు గురైందన్నారు. కొత్తరకమైన ఆలోచనలతో ముందుకు వెళితే సమాజంలో మార్పుకు విద్యార్థులు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు మునెప్ప, లెనిన్‌బాబు, నగర కార్యదర్శి రామకృ ష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సంతోష్‌కుమార్, యుగం ధర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు, బందెల నాసర్‌జీ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల కుప్పం

కుప్పం,పెన్ పవర్, జూలై4 ఆంధ్రా, తమిళనాడు, కర్ణాటక సరిహద్దు. దట్టమైన అడవులు, కొండలు కోనల నడుమ ఒదిగినట్లు ఉండే కుప్పం.. ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతం. చంద్రబాబు కుప్పం నియోజకవర్గాన్ని ఎంచుకుని.. ఇక్కడినుంచి విజయపరంపర కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అవన్నీ వ్యవసాయం, రోడ్లు, భవనాలు వంటి అభివృద్ధి పనులకే పరిమితమయ్యాయి. నిరుద్యోగ యువత ఉపాధికోసం పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లక తప్పలేదు. ఇవి చంద్రబాబుకు ఒక మచ్చగా కొనసాగాయి ఇంతకాలం. గతంలో చేసిన అభివృద్ధి గురించి నేటి యువతకు వివరించాలని, బాగా వెనుకబడిన కుప్పం ప్రాంతం టీడీపీ ప్రభుత్వంవల్ల, తన వల్లనే ఇప్పటి అభివృద్ధికి చేరుకుందన్న నిజం వారికి చెప్పాలని ఇంతకాలం స్థానిక పార్టీ శ్రేణులకు చంద్రబాబు సూచిస్తూ వచ్చారు. అయితే మూడు దశాబ్దాల కిందట కుప్పం ఎలా ఉంది? ఇప్పుడు ఎంతగా మారిందన్న దానితో యువతకు ప్రమేయం లేకుండా పోయింది. పొద్దు పొడవగానే టిఫిన్ బాక్సులు చేతపట్టుకుని బెంగళూరు వెళ్లి, అక్కడ కష్టం చేసుకుని రాత్రి బాగా పొద్దుపోయాక ఇళ్లకు చేరుకునే వారికి ఆ కష్టం తప్ప మరేదీ కనబడలేదు. దీనిపై వారిలో ఎంతో కొంత అసంతృప్తి ఉండేది.

ఇప్పుడు పరిశ్రమల వంతు

కుప్పం నియోజకవర్గాన్ని ఒక పద్ధతి ప్రకారం సీఎం చంద్రబాబు అభివృద్ధి చేసుకుంటూ వచ్చారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై ఇటీవల దృష్టి పెట్టారు. ఈ క్రమంలో రూ.9322 కోట్లతో 27 పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడంతో యువతలో జోష్ నింపింది. గుడుపల్లె మండలం పొగురుపల్లె ప్రాంతంలో సుమారు 2 వేల ఎకరాల్లోని ఇండస్ట్రియల్



హబ్‌లో ఆయా పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే మూడునాలుగు లాంఛనంగా ప్రారంభమైనా, సీఎం చంద్రబాబు అధికారికంగా ప్రారంభించారు. ఈ పరిశ్రమల్లో ఫాల?్రట, డెయిరీ, ఎలక్ట్రికల్, బ్యాటరీ, గ్రీన్ ఎనర్జీ, విమాన తయారీ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫుట్‌వేర్, గ్రానైట్ శిల్పకళ వంటివి ఉన్నాయి. అలాగే, ఇండస్ట్రియల్ హబ్‌లోనే ఏర్పాటు చేసిన ఎంఎ?సఎంఈ పార్కులో 600కు పైగా ఇళ్ల ప్లాట్లను కేటాయిస్తున్నారు. ఆయా పరిశ్రమల్లో ఉద్యోగాలకోసం ఇప్పటికే నియోజకవర్గ యువతలో వందల మందికి నియామకపత్రాలు అందాయి. ఇంకా వేల మందికి సమీప భవిష్యత్తులో ఉద్యోగాలు రానున్నాయి. పొగురుపల్లె పారిశ్రామికవాడలోనే కాదు, మొత్తం కుప్పం నియోజకవర్గంలో పండుగ వాతావరణం ఏర్పడింది. వెల్లువెత్తబోయే ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై యువతలో సరికొత్త ఆశలు ఊసులెత్తాయి.

# గిరిజనుల ప్రగతి పథకాల అమలు భేష్

చింతపల్లి, పెన్ పవర్,జూలై04 గిరిజనుల జీవన శైలిలో మార్పు, ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలు, పథకాలు సంతృప్తికరంగా ఉన్నాయని పశ్చిమ బెంగాల్ గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి చోటెన్ ధెండుప్ లామా అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో నూతనంగా అధికార పగ్గాలు చేపట్టిన బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టిసారించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, జాతీయ స్థాయిలో ఉత్తమ ఐటీడీఏగా పాడేరు ఎంపికైందని, ఆ రాష్ట్రాన్ని అధికారులు సందర్శించి రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు ఆ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి నేతృత్వంలో అధికార బృందం శనివారం చింతపల్లి మండలంలో పర్యటించింది. తొలుత ఐటీడీఏ సహకారంతో మ్యాక్స్ నిర్వహిస్తున్న ఎకో పల్పింగ్ యూనిట్‌ని సందర్శించారు.

# బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఋణాల మంజూరుఅవగాహనా కార్యక్రమం

గుంటూరు, పెన్ పవర్, జులై, 04, ఏపీ బ్రాహ్మణ కో –ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటడ్, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకు ఋణాలను అందించి అవగాహన కార్యక్రమం చేపట్టిన చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ 36 మంది లబ్ధిదారులు19లక్షల 40వేల రూపాయల ఋణ పత్రాలు అందచేసిన చైర్మన్ రాం ప్రసాద్... ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వున్న బ్రాహ్మణ సభ్యులకు ఋణాలు అందించే ప్రణాళికలు సిద్ధం చేశాంఅరుంధతి, వశిష్ఠ, పురోహిత మిత్ర ఋణాలమంజూరు,పథకాల పై అవగహన కార్యక్రమాన్ని సభ్యులకు స్వయంగా నిర్వహించిన చైర్మన్ బుచ్చిరాంప్రసాద్, డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, యడవల్లి వారి సత్రం అన్యాక్రాంతం అయినప్పుడు ఎండోమెంట్ ఈవో సుభద్ర పోరాటంతో ఈ కోట్లాది రూపాయల విలువ చేసే స్థలం దక్కింది కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు ఇప్పటికే పలు తీర్చడం జరిగింది.సొసైటిలో ప్రతి పథకాన్ని అమలుచేస్తున్నాం, ఇప్పటికే రాష్ట్రంలో 17 బ్రాంచీలు ఉన్నాయని కార్పొరేషన్ లో లోన్లు తీసుకున్నవారు తప్పనిసరిగా కట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు..సొసైటీలో ప్రైవేట్ అడిట్ జరగదు, గవర్నమెంట్ అడిటర్ ద్వారానే అడిట్ చేయిస్తున్నాము ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో కార్పొరేషన్ కి నిధులు మంజూరు చేయించే ప్రక్రియ ప్రణాళికలు రూపొందించాము ఆరు జీవోలు తీసుకొచ్చాం..సొసైటీ ద్వారా బ్రాహ్మణులకు అనేక పథకాలను అమలు బ్రాహ్మణులకు ఖాదీ గ్రామీణ బ్యాంకు ద్వారా సహకారం అందించనున్నాంబ్రాహ్మణులకు అనేక పథకాలను సొసైటీ ద్వారా



అందిస్తున్నాం విదేశీ విద్యా పథకంలో రుణాలు అందిస్తున్నాం అపరాకర్మలకు స్థలాలను కేటాయించాలని జిల్లాల కలెక్టర్ లను కోరాం ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుభద్ర సొసైటీ బ్రాంచి మేనేజర్ పవన్ కుమార్ , సీనియర్ ఎగ్జిక్యూటివ్ చలపతిరావు మరియు బ్యాంక్ ఖాతాదారులు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశం

గుంటూరు, పెన్ పవర్, జులై, 04, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా విద్యుత్ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఑ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ శాఖ అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. ప్రతి వర్షాకాలంలో చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లకు తగలడం వల్ల విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే ప్రమాదకరంగా ఉన్న చెట్లు, కొమ్మలను గుర్తించి తొలగించేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యుత్ లైన్లకు సమీపంలో ఉన్న చెట్లు, కొమ్మలపై అన్ని ఏఈలు, లైన్‌మెన్లు ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. వర్షాలు,ఈదురుగాలులు వచ్చిన తర్వాత అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం కంటే ముందస్తు నివారణ చర్యలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. చెట్ల కొమ్మలను కత్తిరించిన తర్వాత వాటి తొలగింపు విషయంలో విద్యుత్ శాఖ, జీఎంసీ మధ్య సమన్వయం లోపించకూడదని స్పష్టం చేశారు. “ఇది మా బాధ్యత కాదు” అంటూ ఒక శాఖ మరో శాఖపై నెపం మోపే పరిస్థితి ఉండకూడదని, ప్రజలకు సమస్యలు తలెత్తకుండా పరస్పర సహకారంతో పని చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు, జీఎంసీ సిబ్బంది కలిసి సమన్వయంతో వ్యవహరిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రతి నెల రెండో శనివారం ట్రీ ట్రిమ్మింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించగా, అవసరమైతే అదనపు రోజులు కేటాయించి మరింత విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కేవలం ఫిర్యాదులు వచ్చిన తర్వాత మాత్రమే కాకుండా ముందుగానే ప్రమాదకర కొమ్మలను తొలగించే విధంగా కార్యాచరణ ఉండాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలకు ప్రధాన కారణంగా మారుతున్న చెట్ల కొమ్మల సమస్యపై ప్రత్యేక



దృష్టి సారించాలని, రాబోయే మూడు నెలల పాటు నియోజకవర్గంలో కొమ్మల కారణంగా విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.చెట్ల కొమ్మల తొలగింపు, రవాణా కోసం అవసరమైన వాహనాలు, సిబ్బంది కొరత ఉంటే సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారం చూపాలని సూచించారు. అవసరమైతే జీఎంసీ, హార్టికల్చర్, శానిటేషన్ విభాగాల సహకారం తీసుకుని పనులను వేగవంతం చేయాలని తెలిపారు.స్థానిక ఏఈలు, లైన్‌మెన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వర్షాకాల కార్యాచరణపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రతి సమస్యను ముందుగానే గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం, వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

# గడువుకి ముందే ‘ఎస్ఐఆర్’ ప్రక్రియ పూర్తి చేయాలి కమిషనర్ మయూర్ అశోక్

గుంటూరు, పెన్ పవర్, జులై, 04, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశిత గడువు జూలై 14 కంటే ముందుగానే పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఈఆర్ఓ), నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. శనివారం ఆకులవారితోటలోని ఇరిగేషన్ కార్యాలయం, నేతాజీ నగర్, వెంగళరావు నగర్ ల్లోని పోలింగ్ కేంద్రాల ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల, స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తి చేసేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఎందుకంటే గడువు 15వ తేదీ నాటికి ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తినా లేదా ఫారాలను అందరూ ఒక్కసారిగా తీసుకురావడం వలన వాటిని డిజిటలైజేషన్ చేయలేకపోతే ఈ నెల 21న విడుదుల అయ్యే డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లో ఓటర్ గా పేరు ఉండదు కనుక గడువు కంటే ముందుగానే ఫారాలను అందిస్తే వాటిని ఏరోజుకు ఆరోజు డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. కనుక ఓటర్లు కూడా తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బిఎల్ఓలకు అందించాలని కోరారు. బిఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను పక్కాగా నిర్వహిస్తూ, ఓటర్ల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర ప్రభుత్వ



గుర్తింపు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.అదేవిధంగా, 2002 సంవత్సరంలో ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలు ఉంటే వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని, లేకపోతే తల్లిదండ్రులు లేదా అవ్వ, తాత, నాన్నమ్మలలో ఎవరిదైనా ఓటు ఏ రాష్ట్రం, నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్‌లో నమోదై ఉందో ఆ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. పర్యటనలో ఏఈఆర్ ఉమామహేశ్వరరావు, సూపర్వైజరీ అధికారులు పోలేశ్వరరావు, ఉదయరంగా, రాజేష్ పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, పెన్ పవర్, జులై, 04, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రతి పౌరునికి అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రస్తుతం భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ – సర్ ) కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.ఓటరు జాబితాలో పేరు కొనసాగాలంటే ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం (గణన ఫారం) పూర్తి చేసి అవసరమైన పత్రాలతో పాటు సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ కు జూలై 14వ తేదీలోపు సమర్పించాలని కోరారు. జూలై 21న విడుదల కానున్న డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు ఉండాలంటే ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయడం అత్యంత అవసరమని తెలిపారు.చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే ఫారాలను సమర్పించాలని, తమ ఓటరు వివరాలను మరోసారి పరిశీలించి ధృవీకరించుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత బి ల్ ఓ లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని అన్నారు.ప్రజల సౌకర్యార్థం ఈ శనివారం, ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో బి ల్ ఓ లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేశారు.



# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

విజయవాడ, పెన్ పవర్, జులై, 04, ది.12.07.2026 అదివారం నాడు ఉదయం 08:00 గంటలకు మన విజయవాడ లోని పి.బి. సిద్దార్థ కాలేజీ అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, మొఘలరాజపురం విజయవాడ,నందు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు మరియు బి ఎన్ ఐ ప్రతినిధులు జె.హెచ్.దేశాయ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, విజయవాడ ఑ ఆచంట. మేఘన చైర్మన్, విజయవాడ తెలియజేసారు.బి ఎన్ ఐ సంస్థ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ మెగా జాబ్ మేళా ను 100 కి పైగా కంపెనీలతో నిర్వహిస్తున్నట్లు మరియు ఈ కంపెనీస్ లో ఎక్కువగా మల్టీ నేషనల్ కంపెనీస్ (ఎం ఎన్ సి ) లు ఉన్నాయాని (జెనపాక్ట్ , తేలేపెర్ఫార్మన్స్ బి ఎన్ ఐ ప్రతినిధి జె.హెచ్.దేశాయ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, విజయవాడ తెలియజేశారు. ఈ కంపెనీలో గల ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటి ఐ , పాలిటెక్నిక్, డిగ్రీ, బి.టెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు ఫార్మసీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువతి మరియు యువకులు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకి Rs. 12,000/– నుంచి Rs. 50,000/– వరకు వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, జులై 12 న నిర్వహించబోయే ఈ మెగా జాబ్ మేళా కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు బి ఎన్ ఐ ప్రతినిది జె.హెచ్.దేశాయ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, విజయవాడ తెలియజేశారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా నైపుణ్యం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ / రిజిస్ట్రేషన్ లింక్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు మెగా జాబ్ మేళా కు రెస్యూమ్ తో




లేదా బయో డేటా ఫామ్స్ తో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నెంబర్, పాన్ కార్డ్ కాపీ మరియు సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కళ్యాణ్ – 83339 08080, నరేష్ – 90326 33548 మరియు కిషోర్ – 99857 59304 నంబర్లను ను సంప్రదించాలని బి యన్ ఏ ప్రతినిది జె.హెచ్.దేశాయ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, విజయవాడ తెలిపారు.

# మన్యం వీరుడు అల్లూరి స్ఫూర్తి చిరస్మరణీయంజిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, జులై, 04, మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి, త్యాగనిరతి భావితరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం ధైర్యం, త్యాగం, దేశభక్తి, నాయకత్వానికి ప్రతీక అని.. గిరిజనుల హక్కుల పరిరక్షణకు, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. అత్యంత పరిమిత వనరులతోనే బ్రిటిష్ సైన్యాన్ని ధైర్యంగా



ఎదుర్కొని భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌కు దక్షిణ కొరియా ఆహ్వానం

గుంటూరు, పెన్ పవర్, జులై, 04, భారత్ -- దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం చేసేందుకు తమ దేశంలో పర్యటించాల్సిందిగా రిపబ్లిక్ ఆఫ్ కొరియా (దక్షిణ కొరియా) ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానించింది. వారి ఆహ్వానం మేరకు ఈనెల 5 నుంచి 11వతేదీ వరకు ఆరురోజులపాటు మంత్రి లోకేష్ దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి లోకేష్ కొరియాలో వివిధ మంత్రిత్వశాఖల ప్రతినిధులతో అధికారిక సమావేశాల్లో పాల్గొంటారు. ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ అధికారిక సమావేశాలను నిర్వహిస్తున్నామని దక్షిణ కొరియా కాన్సులేట్ జనరల్ (చెన్నయ్) చాంగ్ న్యూన్ కిమ్ మంత్రి లోకేష్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇరుదేశాల నడుమ మరింత సహకారం, సంబంధాల బలోపేతం ఈ పర్యటన కీలక అడుగు కాగలదని భావిస్తున్నట్లు కిమ్ తెలిపారు. ఈనెల 5వతేదీన దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ఇండియా డయాస్పోరా ఆత్మీయ సమావేశానికి హాజరై అక్కడి భారతీయులు, తెలుగువారిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. 6వతేదీన దక్షిణ కొరియా టెక్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు వివిధ సంస్థలతో పెట్టుబడి చర్చల్లో పాల్గొంటారు. అనంతరం హ్యోసంగ్ భారీపరిశ్రమ సంఘం అధ్యక్షుడు టకేషి యొకోటా, సియోల్ సెమికండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ టేహ్యుంగ్ లీతో సమావేశమవుతారు. 7వతేదీన ఎల్జీ కెమ్ గ్లోబల్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్, ఎల్జీ ఓవర్ సీస్ కంపెనీస్ హెడ్ యున్ జు కోహ్ ఎల్జీ టవర్స్‌లో ఏర్పాటుచేసిన విందు సమావేశంలో పాల్గొంటారు. ఎల్జీ అనుబంధ సంస్థలకు చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలు ఈ సమావేశానికి హాజరుకానున్నాయి. 8వతేదీన కొరియన్



మెరైన్ అక్విప్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 9వతేదీన కొరియన్ పొలిటికల్ ఎఫైర్స్ డిప్యూటీ మినిస్టర్ మిస్. యుయి–హే సిసిలియా చుంగ్ తో భేటీ అవుతారు. అనంతరం కొరియన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఑ ఇన్వెస్టిమెంట్స్ డిప్యూటీ మినిస్టర్ కాంచన్ కాంగ్ తో సమావేశమవుతారు. 10వతేదీన వివిధ సంస్థల ప్రతినిధులతో పెట్టుబడి చర్చలతోపాటు కొరియా ఆటో ఇండస్ట్రీ కోఆపరేషన్ ఏజన్సీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు. అదేరోజు రాత్రి సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్– –2026 విజయవంతం చేయాలని కోరుతూ కొరియా కంపెనీల ప్రతినిధులతో రోడ్ షోలో పాల్గొంటారు.

# పాఠశాలల్లో టేకుచెట్లేగా.. నరికేద్దాం!

పార్వతీపురం, పెన్ పవర్, జూలై4 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో టేకు చెట్లకు రక్షణ కొరవడింది. రాత్రికి రాత్రే మాయమవుతున్నాయి. వాస్తవంగా పాఠశాలల్లో టేకు చెట్లను విక్రయించాలంటే పాఠశాల కమిటీ ఆమోదంతో పాటు ముందుగా ప్రకటన చేయాల్సి ఉంది. కానీ అవేమీ జరగడం లేదు. కొంతమంది అనధికారికంగా వాటిని నరికివేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరికొందరు దుంగలను సమీపంలో డిపోలకు తరలించి.. రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారు. మొత్తంగా అనుమతుల్లేకుండా పాఠశాలల్లో టేకు చెట్లను నరికేస్తున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారు.

ఇదీ పరిస్థితి..

ఈ ఏడాది మేనెలలో పార్వతీపురం



మండలం అడారు పాఠశాలలో 14 టేకు చెట్లను అక్రమంగా నరికి టింబర్ డిపోనకు తరలించిన సంగతి తెలిసిందే. దీనిపై పీజీఆర్ఎస్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. అయితే 14 టేకు చెట్లలో ఆరు చెట్ల దుంగలు లభించగా.. మిగతా ఎనిమిది చెట్ల సంగతి ఏమటన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. పార్వతీపురం నియోజకర్గానికి చెందిన ఒక అధికార పార్టీ నాయకుడి కోసం కొందరు ద్వితీయశ్రేణి నాయకులు ఈ ఘనకార్యం చేసినట్లు అప్పట్లో ప్రచారం సాగింది.